పెన్ పవర్
ప్రకాశం



## నాడు చదువుల తల్లికి నిలయం
# నేడు పంట నూర్పిళ్లకు కేంద్రం

**పుల్లారెడ్డిపల్లి మండల ప్రాథమిక పాఠశాల భవనం దుస్థితి**

**విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాఠశాలను మూసివేసిన అధికారులు.**

**గత ఎనిమిదేళ్లుగా రైతంగానికి, గ్రామస్తుల కాలక్షేపానికి నిలయంగా మారిన పాఠశాల భవనం.**

**పాఠశాల భవనం దుస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్న పూర్వ విద్యార్థులు.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 5**

ఒకప్పుడు సరస్వతి దేవి కి నిలయంగా మారి చిన్నారులు తో నిండి కళకళ లాడిన మండల ప్రాథమిక పాఠశాల భవనం నేడు విద్యార్థులు లేక మూతబడి కళావిహీనంగా మారి రైతులకు ధాన్యం నిల్వలకు పంట నూర్పిళ్లలకు కేంద్రంగా మారింది ..కొమరోలు మండలం పుల్లారెడ్డి పల్లి గ్రామంలో గతంలో మండల ప్రాథమిక పాఠశాలను నెలకొల్పారు. అప్పట్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులు కూడా ఆ పాఠశాలలో పనిచేశారు. దీనితో ఆ పాఠశాల చదువుల తల్లికి నిలయంగా మారి కళకళలాడింది. అయితే ఇంగ్లీష్ మీడియం మోజులో పడిన ఆ గ్రామంలోని తల్లిదండ్రులు తమ చిన్నారులను ఒక్కొక్కరిని కొమరోలు లోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు పంపించడం ప్రారంభించారు. దిన దినాభివృద్ధి చెందవలసిన ఆ పాఠశాల తిరోగమన దారిలో పయనించి దినదినానికి విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వచ్చింది. పదుల సంఖ్య నుంచి సింగిల్ డిజిట్ స్థాయికి చేరడంతో విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలను పూర్తిగా మూసివేశారు. ఉపాధ్యాయులను కూడా వేరే పాఠశాలలకు బదిలీ చేశారు. దీనితో ఆ పాఠశాల భవనం ప్రాంగణం రైతుల వ్యవసాయ పనులకు, గ్రామస్తుల వినోద, కాలక్షేపాలకు నిలయంగా మారింది. తాజాగా ఆ గ్రామ రైతు ఒకరు తమ పొలంలో పండించిన మొక్కజొన్న కంకుల బస్తాలను పాఠశాల భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసుకొని వాటిని శుభ్రం చేస్తున్నారు. ఆ దృశ్యాన్ని చూసిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల పూర్వ వైభవం ,ప్రస్తుత ధీన పరిస్థితిని బేరీజు వేసుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు

- నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్చరిక
- దుకాణాల పై దాడులు
- నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం.. జరిమానా విధింపు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 05**

ఒంగోలు నగరంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న పలు షాపులపై బుధవారం ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులు దాడులు నిర్వహించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనెజ్ మెంట్ రూల్స్ 2016 ననుసరించి ప్రభుత్వ ఆదేశముల మేరకు నిషేధింప బడిన ప్లాస్టిక్ వస్తువులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదము, ప్లాస్టిక్ వ్యర్ధముల నియంత్రణ కొరకు బుధవారం నగరం లోని కొన్ని ప్రాంతాల్లో భోజన హోటల్స్, తినుబండారాల దుకాణములు, టిఫిన్ హోటల్స్.. బేకరీలు, సిట్ మార్ట్ మొదలగు వాటిని పారిశుద్ధ్య అధికారులు వేర్వేరు టీములుగా ఏర్పడి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదించబడిన 120 మైక్లోన్స్ లోపల గల ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ టీ కప్పులు, కర్రీస్ పాయింట్లు, సాంబారు, కూరలు పార్సిల్ కు వాడే 120 మైక్రాన్స్ తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను కమిషనర్, అసిస్టెంట్ కమీషనరు, శానిటరి సూపర్ వైజర్, శానిటేషన్ అండ్ ఇన్విరాన్ మెంట్ సెక్రటరి తనిఖీ చేసి నియమాలను ఉల్లంగించిన వ్యాపారస్తులు పై సుమారు 75 కేజీల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని వారి పై మొదటి తప్పుగా హెచ్చరిక చేసి ఆపరాధ రుసుము విధించి రూ.22,700/- లు నగదు రూపేణ వసూలు చేశారు.







## అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం
# న్యాయం చేయాలి

**-అగ్రిగోల్డ్ సంపదను అక్రమంగా తరలిస్తున్న దొంగలను అరెస్టు చేయాలి.**

**-దొంగలించిన కలప సొమ్మును రికవరీ చేయాలి**

**-అగ్రిగోల్డ్ ఆస్తులు పరిరక్షణకు సమర్థ కమిటీని వేయాలి.**

**-అగ్రిగోల్డ్ సంపదను అక్రమంగా తరలిస్తున్న పట్టించుకోని అధికారులు.**

**అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు.**







**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి05**

అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించిన సంపదను అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలు లబ్ధి పొందుతున్న దొంగలను అరెస్టు చేసి శిక్షించాలని, వారి నుండి సొమ్మును రికవరీ చేయించాలని, ఆస్తులు పరిరక్షణకు సమర్థ కమిటీని వేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో అగ్రిగోల్డ్ సంస్థ కు సంబంధించిన జామాయిల్ తోటలను అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా జామాయిల్ నరికి లారీలతో తరలించి కోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్న దొంగలను శిక్షించవలసిన అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లోను, ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనూ జామాయిల్ తోటల ను నరికి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. 8 రాష్ట్రాలలో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని , 2015 లో ఆస్తులను ప్రభుత్వం అటాచ్ చేసుకున్నది అన్నారు. అప్పటినుండి నిరవధిక పోరాటాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ స్థాపకులతో ప్రభుత్వాలు కుమ్మక్కైనట్లు అనిపిస్తుందని నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి అనుకుంటే ఒక గంటలో సమస్యను పరిష్కరించవచ్చు అన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను విక్రయించి వచ్చిన డబ్బు ద్వారా బాధితులు అందరికీ చెల్లించవచ్చున్నారు. బాధితులందరికీ చెల్లించినప్పటికీ ఇంకా ప్రభుత్వానికి మిగులుతుందన్నారు. కలపా అక్రమ రవాణా జరుగుతుందని డిజిపి, క్రింది స్థాయి అధికారులకు తెలియజేసిన కట్టడీ చేయలేకపోతున్నారని ఆరోపించారు. స్థానిక శాసనసభ్యులు అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి చేయాలని నాగేశ్వరరావు కోరారు. సమర్థవంతమైన అధికారులతో కమిటీ వేసి, నిర్దిష్ట సమయానికి నిర్ధారణ చేయకపోతే ఆందోళనలు తీవ్రత చేస్తామని ప్రభుత్వానికి ముప్పాల నాగేశ్వరరావు హెచ్చరించారు.అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ మూతపడి 11 సంవత్సరములు కాగా, 16 వేల ఎకరాల భూములను సిఐడి స్వాధీనం చేసుకున్నది అన్నారు. తిరిగి స్వాధీనం చేసుకున్న అగ్రిగోల్డ్ సంపదకు రక్షణ కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కోరుతామన్నారు. సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. తిరుపతి రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, అగ్రిగోల్డ్ ఎజెంట్లు, తదితరులు ఉన్నారు.

# కందులు క్వింటా ధర రూ.7550

## రైతులు మద్దతు ధర కంటే తక్కువగా అమ్మవద్దు

## మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 5**

ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి కందులు క్వింటా మద్దతు ధర 7550 /- కావున రైతులు మద్దతు ధర కంటే తక్కువగా దళారులకు అమ్మ వద్దని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు, ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని నల్లమడుగుల మరియు కోవిలంపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో గ్రామంలోని సాగు చేసినటువంటి నూగు మరియు బొబ్బర పంటలను పరిశీలించడం జరిగినది నూగు పంట లో తీసుకోవలిసిన సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి వివరించడం జరిగినది అనంతరం గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం వ్యసాయధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో కంది సాగు చేసిన రైతులు మద్దతుగా ధర కు అమ్ముకోవడానికి రైతు సేవా కేంద్రం నందు సిఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు రైతులు కందులు మద్దతు ధర కంటే తక్కువ అమ్ముకోవద్దు అని తెలిపారు మన మండలంలో పెద్ద గోగులపల్లి గ్రామంలో ప్రొక్యూర్మెంట్ సెంటర్ ఓపెన్ చేస్తున్నట్లు తెలిపారు అలాగే రబీ సీజనలో సాగు చేసినటువంటి పంటలకు పంట నమోదు మరియు ఈ కేవైసీ రేపటితో చివరి రోజు అని తెలిపారు పొలం ఉన్న ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవలెను అని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం మరియు పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు, భూ ఆధారిత రైతు పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పంటల బీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు తదితర పథకాలకు నేరుగా పొందే వీలు కలుగుతుందని తెలిపారు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే సత్వర పరిహారం పొందాలన్నా కూడా తప్పనిసరిగా ఈ గుర్తింపు సంఖ్య ఉండాలని తెలిపారు అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ల నియంత్రణ వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడంలో కూడా తోడ్పడుతుందని తెలిపారు కావున రైతులు ఆధార్ నెంబరు ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు, కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్ భాస్కర్, హరీష్ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్ష

**ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్ష కు 50 మంది గైర్హాజరు**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చ్ 5**

గిద్దలూరు పట్టణం లో మూడు పరీక్షా కేంద్రంలో బుధవారం నాడు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరిగాయి. ఆంగ్లం సబ్జెక్ట్, జనరల్ ఓకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షల కు హాజరయ్యారు. మూడు పరీక్ష కేంద్రాల్లో 680 మంది పరీక్షల కు హాజరు కావాల్సి ఉండగా 630 మంది హాజరై పరీక్ష లు రాశారు. మూడు సెంటర్లలో 50 మంది గైర్హాజరు ఐయ్యారు. ఈ పరీక్ష ల కు చీఫ్ సూపరింటెండెంట్ గా ఎం.మురళి కృష్ణ,ఎస్ విజయ్ శంకర్,ఐ వి చంద్ర శేఖర్ రెడ్డి లు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు గా ఆర్.శిరీషా కుమారి,ఎస్ కృష్ణయ్య,వి పూర్ణ చంద్రుడు వ్యవహరించారు.ఇంటర్ బోర్డ్ నియమ నిభందనావలి ప్రకారం కట్టుదిట్టం గా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష ల కు సి ఐ కె సురేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

# మాజీ ఎమ్ పి పి దప్పిలి లక్ష్మమ్మ మృతి

**100 సంవత్సరం లో అడుగిడిన లక్ష్మమ్మ**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చ్ 5**

గిద్దలూరు మాజీ ఎమ్ పి పి దప్పిలి లక్ష్మమ్మ మంగళవారం రాత్రి తన నూరవ ఏటా తుది శ్వాస విడిచారు. దప్పిలి లక్ష్మమ్మ భర్త దప్పిలి పాండు రంగా రెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే గా,ఎమ్మెల్సీ గా పని చేశారు. మంచి పేరు ప్రతిష్టలు ఆయన గడించారు. ఆయన సతీమణి దప్పిలి లక్ష్మమ్మ భర్త రాజకీయాలను పుణికి పుచ్చుకుని రాజకీయ ప్రవేశం చేసి మాజీ మంత్రి పిడతల రంగా రెడ్డి సతీమణి రామ లక్ష్మమ్మ పై పోటీ చేసి గిద్దలూరు ఎమ్ పి పి గా ఘన విజయం సాధించారు.ఐదేళ్ల పాటి ఎమ్ పి పి గా సేవలందించి ప్రజల మన్ననలను పొందారు. ఈమె కుటుంబం పెద్ద రాజకీయ కుటుంబ %ళి% ఈమె ఇద్దరు కుమారులు దప్పిలి చంద్ర శేఖర్ రెడ్డి ,దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి లు గిద్దలూరు గ్రామ పంచాయతీ కి పోటీ చేసి ఘన విజయం సాధించి పేరెన్నిక గన్నారు.దప్పిలి లక్ష్మమ్మ ఇటీవల నే తన 99 వ జన్మదిన వేడుకల ను జరిపించుకొని 100 వ సంవత్సరం లో అడుగిడింది. ఆరోగ్యం గా ఉంటూనే మంగళవారం రాత్రి ఆమె తుది శ్వాస విడిచారు. ఈమె మహిళా మండలి అధ్యక్షురాలి గా పుట్టపర్తి సాయి భక్తురాలి గా ప్రజల కు ఎన్నో సేవలను అందించారు. ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

**వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్**



**పొదిలి, పెన్ పవర్ మార్చ్ 5**

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగ పరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ కోరారు బుధవారం నాడు మండలంలోని తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించారు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు పొందటానికి రైతులు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య పొందాల్సి ఉందన్నారు అందువల్ల రైతులందరూ విశిష్ట సంఖ్యను పొంది, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ మాట్లాడుతూ మండలంలో సాగుచేసిన పంటలు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు మండల ఉద్యానవన అధికారిని సంధ్య మాట్లాడుతూ ఉద్యానవన పంటలు, వాటి వాటిని సాగు చేసే పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖలకు చెందిన సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఈ నెల 15 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

## విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాధ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 5**

గిద్దలూరు సబ్ ట్రెజరీ పరిధిలో ఇప్పటి వరకు లైఫ్ సర్టిఫికేట్ లు సమర్పించని పెన్షనర్స్ ఈ నెల 15 తేదీ లో గా తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి గోటికె రవీంద్రనాధ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ లు సమర్పించేందుకు ఫిబ్రవరి 28 చివరి తేదీ కాగా ప్రభుత్వం ప్రకటించి ఉన్నది. కానీ ఇప్పటికీ కొంత మంది విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించకపోవటం తో వారి మార్చి నెల పెన్షన్ నిలుపుదల అయ్యే ప్రమాదం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని పెన్షన్ దారులకు ఈ నెల 15 వ తేదీ లో గా సమర్పించే అవకాశం కల్పించబడినది అని రవీంద్రనాధ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికి లైఫ్ సర్టిఫికెట్ లు సమర్పించని విశ్రాంత ఉద్యోగులు మార్చ్ 15 లో గా సమర్పించాలని ఆయన కోరారు. లేని యెడల వారి మార్చ్ నెల పెన్షన్ నిలుపుదల అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తమ పరిధి లో చేతనైనంత వరకు మంచానికి పరిమితమైన విశ్రాంత ఉద్యోగుల లైఫ్ సర్టిఫికేట్ ల కు ఫేస్ రేకాగ్నిసాషన్ చేసి సబ్ ట్రెసరీ కి సమర్పించామన్నారు.ఇప్పటికి లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని ప్రతి విశ్రాంత ఉద్యోగి ఈ నెల 15 తేదీ లో గా సమర్పించాలని ఆయన పునర్ఘాటించారు.

# పెళ్లి కుమార్తె ను ఆశీర్వదించిన..కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం పెన్ పవర్, మార్చి 5**

సిఎస్ పురం గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీను కుమార్తె వివాహం సందర్భంగా బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి పామూరు లోని శ్రీరామ్ శ్రీను నివాస గృహానికి వెళ్లి కాబోయే వదువు ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ డి వి మనోహర్ , శ్రీరామ్ శ్రీను,నాగం పవన్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగం పరిరక్షణకు "చలో పార్లమెంటు"ను జయప్రదం చేయాలి

## ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 5**

రవాణా రంగం పరిరక్షణకై, కార్మిక చట్టాలు అమలు చేయాలని, డీజిల్, పెట్రోల్ ధరలు, బీమా ప్రీమియం , టోల్ చార్జీలను తగ్గించాలని, అసంఘటిత రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం చేయాలని, మోటార్ ట్రాన్స్పోర్ట్ యాక్టు సవరణను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆటో ,ప్రవేట్ బస్సులు , ప్రైవేట్ స్కూల్ బస్సు, టాక్స్, ప్రైవేటు అంబులెన్స్ తదితర రవాణా రంగా కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయని వీరిని ఆదుకోవాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో "చలో పార్లమెంటు "ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రవాణా రంగా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కుమ్మరంకట్ట సెంటర్ లో ఆటో స్టాండ్ దగ్గర ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ రఫీ ,రసూల్, నాగయ్య ,సిద్దయ్య సిఐటియు నాయకులు డి తామస్ టి ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

**పొదిలి, పెన్ పవర్ మార్చి 5**

పొదిలి లో మంగళవారం రాత్రి ఎం ఈ ఎఫ్ మరియు ఎం ఆర్ పి ఎస్ పొదిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన తాళ్లూరి రామారావు కు ఘనంగా సత్కరించారు అలాగే కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉత్తమ సేవలు అందించి జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం పొందిన గురజాల రాజేశ్వరరావు కూడా ఘనంగా సత్కరించారు పట్టణంలో అభినందన సభ ఏర్పాటు చేసి వారి సేవలను ప్రశంసించారు సభకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య పొదిలి మండల అధ్యక్షులు జి రమేష్ అధ్యక్షత వహించారు సభలో గౌరవాధ్యక్షులు జి మల్లికార్జున, నాయకులు జి ఐజక్ బాబు, జోసఫ్, జి జాన్ మృత్యుంజయరావు, మహిళా ప్రతినిధులు కిరణ్మయి, షకీలా తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులపై సమీక్ష

## ఏపీఓ వి. శ్రీనివాస్ నాయక్



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 5**

ఉపాధి హామీ పథకం పనులను మండలంలోని అన్ని గ్రామాలలో కూలీలకు పనులు కల్పించాలని ఏపీఓ శ్రీనివాస్ నాయక్ సూచించారు స్థానిక మండల ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు గ్రామాలలో జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కూలీలకు డిమాండ్లు పెట్టి గ్రామలలో పనులు చేపట్టాలని గోకుల షెడ్లు నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు గ్రామాలలో ఫారం ఫండ్స్ పనులు చేపట్టడం చాలా కీలకమని అన్నారు గ్రామాలలో ఉపాధి హామీ పనులు కూలీలకు కల్పించడంలో నిర్లక్ష్యం వ్యవహరించకూడదని రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసీ వెంకట్రావు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందవరం అంగన్వాడి సెంటర్లలో ఈసిసిఈ డే







**దొనకొండ మార్చి 05 పెన్ పవర్**

మండలంలో చందవరం పంచాయతీలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో ఈ సి సి ఈ డే నిర్వహించడం అయినది సోమవారం పంచాయతీలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లలో నిర్వహించడం జరిగింది ఈ. ఈ సి సి ఈ డే సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో ఉన్న తల్లులందరికి ప్రీస్కూల్ ఒక ప్రాధాన్యతను గురించి పిల్లలకు బరువు ఎత్తు ను తల్లులు ముందు తీసి వారికి బరువ ఎత్తు గురించి పిల్లల యొక్క ఆరోగ్యం గురించి సలహాలు ఇవ్వడం అయినది చందవరం హై స్కూల్ లో కిశోర్ బాలికల గురించి వృత్తి నైపుణ్యత గురించి హై స్కూల్ హెడ్ మాస్టర్ కే శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువులు గురించి వృత్తి నైపుణ్యత గురించి పిల్లలకు తల్లి దండ్రులుకు వివరించారు. ఈ సందర్భంగా దొనకొండ సెక్టార్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సుబాషిణి, వీఆర్వో అర్లయ్య , అంగన్వాడి వర్కర్స్ డి లక్ష్మి, సి హెచ్ బేబీ సరోజినీ, లక్ష్మిదేవి విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం హాస్పిటల్ లో నేడు ఉచిత వైద్య శిబిరం

– డాక్టర్ చాపల వంశీకృష్ణ




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 05**

ప్రతి నెల మొదటి గురువారం జరుగు ఉచిత వైద్య శిబిరంలో భాగంగా గురువారం ఉదయం ఒంగోలు గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు హాస్పిటల్ లోని అన్ని డిపార్ట్ మెంట్ ల నుండి అన్ని రకాల వ్యాధులకు ఓపీ ఉచితంగా చూడడం జరుగుతుందని డాక్టర్ చాపల వంశీకృష్ణ వెల్లడించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగు ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, నరములు, స్త్రీల సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ సమస్యలు, ఊపిరితిత్తులు, దంత సమస్యలు, చిన్న పిల్లల వ్యాధులు, ఫిజియో థెరపీ సమస్యలు, దగ్గు, నెమ్ము, ఆయాసం, ఛాతి సమస్యలు, బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు, కొలెస్ట్రాల్, గుండె, కిడ్నీ, లివర్ సమస్యలు, మెదడు, పక్షవాతం, ఫిట్స్ , మొదలగు వ్యాధులకు ఉచితంగా చూడడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత ఓపీ తో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ , ఈసీజీ, గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కాన్, ఎముకల సాంద్రత పరీక్ష, పీఎఫ్టీ , హిమోగ్లోబిన్, లాంటి వివిధ 11 రకాల విలువైన పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని చెప్పారు.

ప్రతి నెల మొదటి గురువారం మన శ్రీరామ్ హాస్పిటల్ లో జరిగే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రకాశం జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలు, సలహాలు, సందేహాల కోసం శ్రీరామ్ హాస్పిటల్ 24/7 హెల్ప్ లైన్ నంబర్ 8184 82 82 82 నందు సంప్రదించాలని కోరారు.

## హరి జవహర్ లాల్ ను కలసిన మల్లికార్జున రావు

**పొదిలి, పెన్ పవర్ మార్చి 5**

రాష్ట్ర గవర్నర్ చీఫ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి హరి జవహర్ లాల్ ను శివ భక్తులు పగడాల మల్లికార్జునరావ బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా హరి జవహర్ లాల్ ను శాలువతో సత్కరించి, శ్రీశైల మల్లికార్జున స్వామి రుద్రాక్ష మాలలను అందజేశారు



# సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధికదిగులు

### విచక్షణారహితంగా రసాయన ఎరువులు –వాడకం భూమికి హానికరం

### సేంద్రీయ ఎరువుల వాడకం మేలు –మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి







**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 5**

గిద్దలూరు మండలం కొంగలవీడు, తిమ్మాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆధునిక వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడుల కొరకు విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాల లభ్యత క్షీణించి భూములు పాల చౌడు, కారు చౌడు నేలలుగా మారుతున్నాయని తెలిపారు. భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు,వానపాములు ఎరువులు, పశువులు ఎరువులు వంటి ఎరువులు వాడి సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధిక దిగులు వస్తాయని, సాంప్రదాయ సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు తగ్గినందువలన సేంద్రియ కొరతను తీర్చే పచ్చి ఆకు రొట్టెపైర్లు అయిన జిలుగులు, జనుములు, పిలిపిసర్లు పెంచి భర్తీ చేయవచ్చునని, “ పచ్చి రొట్టె పైర్ల సాగు ఆవశ్యకత”ను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి, భవాని, రైతులు పాల్గొన్నారు.

# యం ఎల్ సి ఎన్నికలలో టిడిపి విజయం

### హర్షం వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 5**

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులు మద్దతు ఇచ్చిన చోట్ల అన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించడం పట్ల చంద్రశేఖరపురం మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సీనియర్ టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్న మాల కొండయ్య మాజీ సింగిల్ విండో చైర్మన్ బత్తుల వెంకటాద్రి సిఎ స్పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య టిడిపి నాయకులు కోనంగి వెంకట కొండయ్య కోమటిగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పసుపులేటి గురు కృష్ణ పలువురు టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ఓటర్లు 164 సీట్లలో గెలిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించిందని అలాగే 2024 ఎమ్మెల్యే ఎన్నికల్లో 57% ఓట్ల షేరు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే నేడు అంతకుమించి 65% పైగా ఓట్ షేర్ తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిందని అన్నారు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలల తరువాత ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వడం పట్ల వర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా దామాచర్ల సత్య పుట్టినరోజు



**పొన్నలూరు పెన్ పవర్ మార్చ్ 5**

ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య పుట్టినరోజు ను మూడు విగ్రహాల కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం అభివృద్ధి లో దామాచర్ల కుటుంబం పాత్ర ఎంతో ఉందని అన్నారు. పొన్నలూరు మండలం అభివృద్ధి పయనంలో నడిపించె విధంగా దామాచర్ల సత్య కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు కర్ణ కోటిరెడ్డి నరసింహారావు మహేంద్ర కృష్ణారావు మండలంలోని పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ” కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 5**

గిద్దలూరు పట్టణం, నరవ రోడ్డులోని ఆనంద నిలయం అపార్ట్మెంట్ లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే కీ.శే. దప్పిలి పాండురంగారెడ్డి సతీమణి మాజీ ఎంపీపీ లక్ష్మమ్మ (100) మంగళవారం సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల నుండి గిద్దలూరు చేరుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. వారితో పాటు పలువురు ముఖ్య నాయకులు నివాళులు అర్పించారు.

## పొదిలిలో పొగాకు బోర్డు ఈడికి ఘన సన్మానం



**పొదిలి, పెన్ పవర్ మార్చి 5**

పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు కు బుధవారం నాడు స్థానిక పొగాకు బోర్డులో ఘనంగా సన్మానించారు శ్రీధర్ బాబు బదిలీ అయిన సందర్భంగా రైతులతో ఆయన ఆత్మీయ సమావేశం జరిపారు ఈ సందర్భంగా శ్రీధర్ బాబును బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ తదితరులు శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడుకోలు పలికారు.

## పొదిలిలో సీసీ కెమెరాలు అందజేసిన ఫెర్టిలైజర్స్, గోల్డ్ షాప్ అసోసియేషన్ ప్రతినిధులు





**పొదిలి, పెన్ పవర్ మార్చి 5**

నేర నియంత్రణ కోసం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు పొదిలి పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది అందులో భాగంగా పోలీస్ అధికారులు పలువురు దాతల సహాయ సహకారాలను కోరారు అందుకు స్పందించిన పలువురు దాతలతో పాటు వివిధ సంఘాలు సిసి కెమెరాలను అందజేసేందుకు ముందుకు వచ్చారు అందులో భాగంగా బుధవారం నాడు పొదిలి పోలీస్ స్టేషన్లోనే సబ్ ఇన్స్పెక్టర్ వివేమన ను కలసి ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సంఘం తరఫున 8 సీసీ కెమెరాలను అందజేశారు అదేవిధంగా గోల్డ్ షాప్ యూనియన్ కు చెందిన ప్రతినిధులు కూడా ముందుకొచ్చి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమనను కలసి తమ యూనియన్ తరఫున 14 సీసీ కెమెరాలను అందజేశారు నేర నియంత్రణకు తమ విధి నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ఫర్టిలైజర్స్, గోల్డ్ షాప్ యూనియన్ల ప్రతినిధులకు ఎస్ఐ వేమన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆస్తిపన్ను పై వడ్డీ మినహాయింపు ఉండదు

## - మునిసిపల్ కమిషనర్





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 05**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మార్చి 31తో ముగుస్తున్నందున ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, మంచినీటి కుళాయి చార్జీలను వెంటనే చెల్లించవలసినదిగా ప్రజలకు ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వర రావు కోరారు. అలాచెల్లించని ఎడల బకాయిదారుల యొక్క మంచినీటి కుళాయి కనెక్షన్ తొలగించుటయే గాక బకాయి దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు చెల్లించవలసిన పన్ను బకాయిలపై ఎటువంటి వడ్డీ మినహాయింపు ఇవ్వబడదని తెలిపారు. కావున నిరీక్షణ లేకుండా సకాలములో పన్నులు చెల్లించి ఒంగోలు నగర అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు. మొండి బకాయిదారుల కుళాయి కట్ ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, మంచినీటి కుళాయి చార్జీలను చెల్లించని రాజీవ్ నగర్ డిబి టవర్స్ ఏ ఎస్ ఆర్ అపార్ట్మెంట్ సొంత పేట శ్రీరామ్ స్కూల్ ఆర్కేడ్ స్కూల్ విఐపి రోడ్డు చైతన్య టవర్స్ రాజా పానగల్ రోడ్డు సుజాతనగర్ రెండవ మరియు ఎనిమిదవ లైన్లో మొండి పన్ను బకాయిదారుల కొళాయి కనెక్షన్ బుధవారం రెవిన్యూ ఆఫీసర్ భాస్కర్ ఆధ్వర్యంలో తొలగించారు.

# భవిష్యత్తు నాయక జయహో వర్ధిల్లు నూరేళ్లు

నేలపాటి బ్రహ్మయ్య





**పొన్నలూరు పెన్ పవర్ మార్చ్ 5**

ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని ఆయన నివాసంలో బుధవారం కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం, కొండపి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు దామచర్ల సత్య అని తెలిపారు. గత నాలుగు రకాలుగా తెలుగుదేశం పార్టీకి అన్ని రకాలుగా అండదండలు అందిస్తూ నియోజకవర్గంలో మంత్రి స్వామి గారి గెలుపులో కీలక పాత్ర పోషిస్తూ దామచర్ల సత్య కింగ్ మేకర్ గా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఎలా పనిచేస్తుందో కొండపి నియోజకవర్గంలో డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి - దామచర్ల సత్య లు ఇద్దరు కలిసి అభివృద్ధిలో ముందడుగులు వేయటం మంచి పరిణామం అని అన్నారు. దామచర్ల సత్య నమ్మినవారికి అన్నీ తానై ముందుంటారని, డబుల్ ఇంజన్ సర్కార్ల డబుల్ యాక్షన్ చేసే నాయకులకు తగ్గ గుణపాఠం చెప్పడానికి వెనకాడనన్నారు. నియోజకవర్గంలో ఆ పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేవరకు దామచర్ల కుటుంబం, మంత్రి స్వామి అహర్నిశలు కృషి చేస్తారన్నారు. భావితరాల భవిష్యత్తు నాయకుడు దామచర్ల సత్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముందుగా నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ స్వామి దేవస్థానం అర్చకులు స్వయంపాకుల మణికంఠ స్వామి ఆధ్వర్యంలో దామచర్ల సత్యకు శుభాశీస్సులు అందించారు. అనంతరం మణికంఠ స్వామి లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని బహుకరించి దామచర్ల సత్య ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్ పల్లపోతు వెంకట్రావు, మండవ మాధవ, షేక్ గఫుర్, ఆరికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ! మా సమస్యను పరిష్కరించరూ

## - చిరుద్యోగుల ఆవేదన







**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ మార్చి 5**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను సత్వరమే పరిష్కార దిశగా చేసేందుకు ప్రతి సోమవారం " ప్రజా ఫిర్యాదుల వేదిక" నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద వెళ్లే దరఖాస్తుదారుల సమస్యల దాఖాల అర్జీలను క్రింది స్థాయి రెవెన్యూ, ఇతర శాఖ ఉద్యోగులను కూర్చో పెట్టి అర్జీలు వ్రాయించే విధంగా జిల్లా అధికారులు క్రింది స్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీచేసి పరిష్కారం చూపుతున్నారు. అయితే జిల్లా కేంద్రానికి జిల్లా నలుమూల నుండి అనేకమంది అర్జీదారులు జిల్లా కలెక్టర్ ని కలిసి వారి విన్నపాలు విన్నవించి పరిష్కారం దొరుకుతుందన్న భావనతో పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. నియమించిన సిబ్బంది ద్వారా అర్జీలు రాయించి వారిని ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్దకు పంపుతూ ఉంటారు. కానీ అర్జీలు వ్రాసే చిరు ఉద్యోగులకు కనీస సౌకర్యాలు లేక చెట్ల కింద ఎండలో ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తున్నారు. జిల్లా అధికారులు అటు ఇటు పోతూ ఎండలో ఉన్న వారిని చూస్తున్నారే తప్ప వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్న ఆలోచన కరువైంది. కనీసం తాగునీరు అందించేందుకు కూడా ఎవరూ లేకపోవడం ఇబ్బందికరమైన పరిస్థితి కొనసాగుతుంది. ఒక్కొక్క శాఖ నుండి కొంతమంది ఉద్యోగులను సోమవారం కలెక్టరేట్ కు రప్పించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక యొక్క కార్యక్రమంలో వినియోగించుకుంటున్నారు. వినియోగంతో పాటుగా సౌకర్యాలు ఉంటే చిరు ఉద్యోగులు ఎక్కువసేపు పనిచేయటానికి అవకాశం ఉంటుంది.వయసు మళ్ళిన అర్జీ దారులు కూడా ఎండలోనే అర్జీలు రాయించుకుంటూ అక్కడ నిలబడి పోయే పరిస్థితి ఏర్పడింది.అధికారులు రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి సిబ్బందికి కనీస వసతులు కల్పించాలని, వారికి కనీస సౌకర్యములు లేకపోవడం పట్ల బాధని వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

# హత్య కేసులోని ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు

## ఎస్ఐ. కిషోర్ బాబు



**పామూరు, పెన్ పవర్,ఫిబ్రవరి05.**

హత్య కేసులోని ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించిన మూడవ అదనపు జిల్లా స్పెషల్ కోర్టు అని పామూరు ఎస్.ఐ .టి కిషోర్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కిషోర్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమాజంలో ఆయన మాట్లాడుతూ పామూరుకు చెందిన షేక్ ఖాసింపీరా (63 సం') అనే వ్యక్తి తన కుమారుడు షేక్.మహబూబ్ బాషా(30 సం) తో కలిసి టెంట్ హౌస్ షాప్ పెట్టుకొని జీవిస్తున్నట్లు తన తమ్ముడు జిలాని అదే గ్రామానికి చెందిన మజున్న నయబా( సున్నా)26 సం అనే వ్యక్తిని బేల్దారి పనుల నిమిత్తం నిర్మల్ జిల్లాకు తీసుకొని వెళ్లి అక్కడ కొన్ని దినములు పనిచేసి మేస్త్రీకి తెలియకుండా తన స్వగ్రామంకు వచ్చినట్లు, సదర విషయమై జిలాని మజున్న నయబా ప్రశ్నించగా ఘర్షణ జరిగినట్లు షేక్ ఖాసింపీరా (మృతుడు) మజున్న నయబా మందలించినట్లు తదుపరి తేదీ: 15.01.2017న మధ్యాహ్నం షేక్ ఖాసింపీరా యొక్క మరొక తమ్ముడుతో గొడవపడి కొట్టినట్లు ఆ విషయమై షేక్ ఖాసింపీరా మరియు తన కుమారుడు మందలించినట్లు, అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో తన టెంట్ హౌస్ ను క్లోజ్ చేసి తిరిగి ఇంటికి వెళుతుండగా %జు%1 మజున్న నయబా ట సున్నా(26 సం), %జు%2) మజున్నా రసూల్ (22 సం), %జు%3. షేక్ మజున్నా బాబు (22 సం), 4. షేక్. ఖాజా (33 సం), %5. షేక్ మస్తాన్ సాహెబ్ (65 సం) ముద్దాయిలు షేక్ ఖాసింపీరా మరియు కుమారుని కత్తితో మరియు క్రికెట్ బ్యాట్ తో దాడి చేసి తీవ్రంగా గాయపరచగా షేక్. ఖాసింపీరా (63 సం') అనే వ్యక్తి మరణించిన ఘటనలో పామూరు పీఎస్ లో క్రైమ్ నెంబర్:.4/2017 ఏ/రీ. 302, 307, 323 జీ/గీ 34 ।అ్పు% ప్రకారం అప్పటి పామూరు స్టేషన్ ఎస్సై సాంబశివరావు కేసు నమోదు చేయగా అప్పటి పామూరు సీఐ రాజేష్ కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి. వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున తేది 05.03.2025 న ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి డి. రాములు గారు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.7,500/-లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి పామూరు సీఐ. రాజేష్ కుమార్, పామూరు ఎస్సై వి.సాంబ శివరావు, కోర్టు కానిస్టేబుల్స్ నారాయణలను ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని ఎస్ఐ. కిషోర్ బాబు తెలిపారు.

# దామచర్ల సత్యం కలసిన దేశం నాయకులు





**పొదిలి, పెన్ పవర్ మార్చి 5**

రాష్ట్ర భారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ను బుధవారం నాడు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాషాలు కలిశారు ఈ సందర్భంగా దామచర్ల సత్యను శాలువా , పూలదండలతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో దామచర్ల సత్య మరిన్ని ఉన్నత పదవులు పొంది, ప్రజలకు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# మోపాడు సర్పంచ్ చప్పిడి వరలక్ష్మమ్మ చెక్ పవర్ రద్దు

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి05**

మండలంలోని మోపాడు సర్పంచ్ చప్పిడి వరలక్ష్మమ్మ ఉపాధి హామీ నిధులు, 15 ఫైనాన్స్ నిధులు గల్లంతు చేసిన క్రమంలో ఆమె చెక్ పవర్ ను రద్దు చేస్తున్నట్లు తెలిపిన జిల్లా పంచాయతీ అధికారులు.

# సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి





**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 4**

మండల ప్రత్యేక అధికారిణి డి.వరలక్ష్మి సూపరింటెండింగ్ ఇంజినీరింగ్ ఇరిగేషన్ సర్కిల్ ఒంగోలు వారు పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి లకి, వి ఆర్ ఓ లకి, సచివాలయం సిబ్బంధి సమావేశం నిర్వహించడం జరిగింది.గౌరవ మండల ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పొన్నలూరు మండలంలో సచివాలయ సిబ్బంది అందరికీ కూడా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది అందరూ కూడా ఉదయాన్నే బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని,ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం సూచించిన ప్రతి ఒక్క సర్వేలు కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని త్వరితగతిగా ప్రభుత్వం నిర్ణయించిన తేదీలలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. సచివాలయాలకు సంబంధించిన సర్వేలతో పాటుగా ప్రతి ఒక్కరు కూడా ఎం ఎస్ ఎం ఇ సర్వే ,వర్క్ ఫ్రం హోం సర్వే, మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, పి4 సర్వే తప్పకుండా చేయాలని సూచించడమైనది. వీటితో పాటుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగముగా ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రతి ఒక్క షెడ్డు వాడుకలోకి తేవాలని, గ్రామ పంచాయతీల తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి షెడ్ కి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలకు ఆదేశించటమైనది. హౌసింగ్ సంబంధించి ప్రతి ఒక్కరు కూడా వివిధ స్టేజ్ లో ఉన్న ప్రతి ఒక్క ఇంటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ కార్యక్రమం కూడా పెన్షన్ పంపిణీ 98% పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడమైనది.

ఎంపీడీవో మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఎస్ సర్వే గురించి, వర్క్ ఫ్రొమ్ హోమ్ సర్వే గురించి, పి 4సర్వే గురించి , హౌస్ హోల్డ్ జియో కోఆర్డినేటర్ సర్వే, మిస్సింగ్ సిటిజన్స్సర్వే గురించి, బయోమెట్రిక్ అటెండెన్స్,చనిపోయిన వారి సమాచారం , బీసీ కార్పొరేషన్ లోన్లు, ఆదరణ3, మహిళా దినోత్సవ సందర్భంగా టైలరింగ్ ట్రైనింగ్ సంబంధించి, కుట్టు మిషన్లో సంబంధించిన అన్ని వివరాలు సవివరముగా చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ రవికుమార్ ఈవో ఆర్ డి నాగేశ్వరావు పంచాయతి సెక్రటరీలు ,వీఆర్వోలు, సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందమంది చేసే పని ఒక్క సీసీ కెమెరా చేస్తుంది

## పట్టణానికి నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## వ్యాపార సముదాయాల అసోసియేషన్ సభ్యులు సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

## సిఐ భీమా నాయక్ ఎస్ ఐ టి కిషోర్ బాబు





**పామూరు, పెన్ పవర్,ఫిబ్రవరి05**

వందమంది చేసే పని ఒక్క సీసీ కెమెరా చేస్తుందని, ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నో ఘటనలు సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను పట్టుకోవడం జరిగిందని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయం నందు పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థల యజమానులతో, అసోసియేషన్ సభ్యులతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు పట్టణం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. అదే క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి నిందితులు, దొంగలు పట్టణంలో ప్రవేశించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉన్నందున పట్టణం లోని అన్ని అసోసియేషన్ సభ్యులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నిందితులను దొంగలను గుర్తించడం సులువు అవుతుందని అన్నారు.

**పోలీసులు చెప్తుంటారు మనం వింటుంటాం లే అని అనుకోవద్దు**

పోలీసులు చెప్తుంటారు మనం వింటుంటాంలే అని అలసత్వం ప్రదర్శించి నష్టాలను ఇబ్బందులను కొని తెచ్చుకోవద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ స్థానిక వ్యాపారులను హెచ్చరించారు. గతంలో కూడా వ్యాపారులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించినా కూడా కొందరు మాత్రమే వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని మిగతావారు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ వ్యవస్థ మీకు అన్ని విధాల సహకరిస్తుందని, మీరు కూడా పోలీస్ అధికారులు సూచించిన మంచి విషయాలను గ్రహించి పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ వ్యాపార సముదాయాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్, మార్చ్ 05**

ఏపీ బడ్జెట్ సెక్షన్స్ జీరో అవర్లో చీరాల నియోజకవర్గం తాగునీరు, ఎత్తిపోతల పథకాల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య కోరారు. జలజీవన్ మిషన్ ద్వారా చీరాల మండలంలో తాగునీటి అవసరాలకు 18పనుల నిమిత్తం రూ.6.10 కోట్ల, వేటపాలెం మండలంలో 16పనుల నిమిత్తం రూ.4.62 కోట్లు మొత్తం నియోజకవర్గంలో రూ.10.72కోట్లు ప్రభుత్వం మంజూరు చేయగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియచేశారు.

# కడవకుదురులో మహిళా దినోత్సవ వేడుకలు

**చిన్నగంజాం, పెన్ పవర్, మార్చ్ 05**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు బుధవారం చినగంజాం మండలం కడవకుదురు అంగన్వాడీ కేంద్రంలో జరిగాయి.ఇంకొల్లు ప్రాజెక్ట్ ఐ సి డి ఎస్ సిడిపిఓ టీ.ఝాన్సీ ఈసీసీఈడే,పోషకాహార లోపంతో ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, పిల్లల ఎదుగుదల, ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉష అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.



# ఈ నెల 8 - 18 వరకు జిల్లాలో పి4 సర్వే

## జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి:**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - 2047 లో భాగము గా చేపట్టిన పి4 సర్వే జిల్లాలో ఈ నెల 8 - 18 వ తేది వరకు చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వార గ్రామస్తాయిలో సర్వే సూపర్ వైసర్ లకు, మున్సిపల్ కమిషనర్ లకు, ఎంపీడీఓలకు మరియు జిల్లా అధికారులకు సర్వే నిర్వహించడంపై తగు సూచనలు ఇచ్చారు. ఆర్థికాభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం పీ4 విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ సర్వే లో మొత్తం 27 ప్రశ్నల ద్వారా జిల్లాలోని అట్టడుగున వున్న 20 % లోపు కుటుంబాల సమాచారము సేకరించి గ్రామసభ ద్వారా నిర్ధారించి వారి అభివృద్ధికి అగ్రశ్రేణి 10% సంపన్న వ్యక్తులు సహకరించేలా చూడటం లక్ష్యంగా జరుగుతుందని తెలిపారు. సకాలములో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళికా శాఖ మరియ గ్రామ వార్డు, సచివాలయ శాఖ సంయుక్తముగా మున్సిపల్ కమిషనర్ లకు, ఎంపీడీఓలకు మరియు గణాంక సిబ్బందికి పి4 సర్వే నిర్వహణ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సర్వే లో సేకరించిన సమాచాన్ని అనుసరించి ప్రభుత్వ పథకములకు ఎటువంటి ఆటంకాలు కలగవని, అలాగే మీరు తెలిపిన సమాచారాన్ని అగ్రశ్రేణి 10% సంపన్న వ్యక్తుల సహకారముతో ప్రజలకు ఉపయోగపడే పథకాలను రూపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. కావున జిల్లా లోని ప్రజలందరూ మీ ఇంటి వద్దకు వచ్చిన సర్వే చేసేవారికి సహకరించి సరైన సమాచారాన్ని అందజేయవలసిందిగా జిల్లా కలెక్టరు ప్రజలను కోరారు.





# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచు గాయాలు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 5**

రాచర్ల సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మాజీ సర్పంచ్ కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన రాచర్ల మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని లక్ష్మీదేవి గుడి వద్ద బుధవారం చోటుచేసుకుంది. జేపీ చెరువు గ్రామానికి చెందిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి మాజీ చైర్మన్, జేపీ చెరువు మాజీ సర్పంచ్ కన్నసాని ఓబులేసు ఉదయం తన మోటరు సైకిల్ పై చినగానిపల్లె గ్రామానికి వెళ్తున్నారు. అదే సమయంలో చినగానిపల్లె నుంచి జేపీ చెరువు వైపు మరో బైక్ వస్తోంది. ఈ రెండు బైకులు బలంగా ఢీకొనడంతో మాజీ సర్పంచ్ కన్నసాని ఓబులేసు కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు.సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న కూలీలు గమనించి ఓబులేసు కుటుంబ సభ్యులకు సమాచారంఇచ్చారు. హుటాహుటిన ప్రైవేట్ వాహనంలోగిద్దలూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

# అన్న క్యాంటీన్ సందర్శించిన మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి5:**

చిలకలూరిపేట : పట్టణంలోని పురుషోత్తమ పట్నం నందు ఉన్న అన్న క్యాంటీన్ ను బుధవారం నాడు మున్సిపల్ కమీషనర్ పి .శ్రీ హరి బాబు సందర్శించి అక్కడే టిఫిన్ చేసి నాణ్యతను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అతి తక్కువ రుసుము తో నాణ్యమైన పలహారాలను అందుబాటులో ఉంచిందని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారి ప్రత్యేక చొరవతో మూడు అన్నా క్యాంటీన్ ల ద్వారా వీలైనంత ఎక్కువ మందికి ఆకలి బాధలు లేకుండా నాణ్యమైన భోజనం అందు బాటులో ఉంచటం జరిగింది, కావున అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు కూడా, ప్రభుత్వము ప్రతిష్టాత్మకం అన్న క్యాంటీన్ లను నిర్వహణను చేపట్టిందని అని తెలిపారు. తదుపరి అన్న క్యాంటీన్ పరిసరాలు శుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బంది కి ఆదేశించారు.

# జనసేన కార్యాలయంకు భూమి పూజ



**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 05**

చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీస్ నిర్మాణానికి గురువారం వేటపాలెం బైపాస్ రోడ్డులోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయం సమీపంలో భూమి పూజ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కొండయ్య, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్ తదితరులు విచ్చేస్తున్నారని చెప్పారు. పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 5**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తల్లులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పడమటి మంగలి పాలెం, చాకలి పాలెం అంగన్వాడి కేంద్రాలలో ముందస్తుగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దామా అనూష, దారం బేబీ ఝాన్సీ, దారం అపర్ణ, రమాదేవి, తల్లులు పాల్గొన్నారు.

## జగన్ నీకు..11 సీట్లుకు పరిమితం చేసిన సిగ్గు రాలేదా

**– మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కంది రవిశంకర్**

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి05**

2024 ఎన్నికలకు ముందు వై నాట్ 175 అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన జగన్ కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. 10% సీట్లు కూడా రాని వైసీపీకి ప్రతిపక్ష హోదా కావాలని జగన్ అడుక్కోవడం విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఒంగోలులోని రవి ప్రియ మాల్ ఆవరణములో


జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కంది రవిశంకర్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ కార్పొరేటర్ కి ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ అని వ్యాఖ్యానించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 23 సీట్లు గెలిచి ప్రతిపక్ష హోదా సాధించిందన్నారు. తెలంగాణలోని శివకుమార్ నుండి పార్టీని మోసగించి లాక్కొని పార్టీ పెట్టిన వ్యక్తి నీవు అని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా నిర్విరామ కృషితో డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. 2024 ఎన్నికలలో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలో గెలిచి తన సత్తా చాటిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తి ని గురించి మాట్లాడే అర్హత జగన్ లేదన్నారు. కన్నతల్లి, చెల్లి, రక్తసంబంధీకులు జగన్ ను ఛీకొడుతున్న సిగ్గు రావటం లేదన్నారు. త్వరలో జగన్ ను కలవాలంటే తీహార్ జైలుకో, చంచల్ గూడ జైలుకో వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ అవినీతి చిట్టా ఆ స్థాయిలో ఉందన్నారు. పులివెందుల కాకుండా రాష్ట్రంలో ఎక్కడినుండైనా పోటీ చేసే దమ్ము జగన్ కు ఉందా అని ప్రశ్నించారు. జగన్ బుద్ధి మారకుంటే రానున్న ఎన్నికలలో సింగిల్ డిజిట్ కే పరిమితం కావలసి ఉంటుందన్నారు. ఈపాటికి రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు సీట్లను కూటమి అభ్యర్థులే కైవసం చేసుకున్నారన్నారు. 11 సీట్లు కూడా రాని జగన్ ప్రతిపక్ష హోదా ఎలా అడుగుతారని ప్రశ్నించారు. జగన్ కు ప్రజా సమస్యలు పట్టవని, ప్రజల పన్ను ల ద్వారా వచ్చే ఎమ్మెల్యే జీతం తీసుకోవడం మాత్రమే తెలుసని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సెక్యూరిటీ కన్నా జగన్మోహన్ రెడ్డి సెక్యూరిటీ ఎక్కువని సందర్భంగా తెలిపారు. రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ జిల్లా నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక శక్తి అని, అతని గురించి విమర్శించేటప్పుడు ఒకసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించి 12 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. నేడు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుండి అత్యధిక నిధులు రాబట్టటంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అంధకారంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసారన్నారు. కూటమి ప్రభుత్వం బలంగా ఉండటానికి పవన్ కళ్యాణ్ కారణమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో జిల్లా ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల కళ్యాణ్, కార్యదర్శి రాంబాబు, ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్ ఉన్నారు.





# శ్రీ పల్నాటి వీర్ల అంకమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన











**కందుకూరు పెన్ పవర్ మార్చి 5**

పట్టణంలో తూర్పు సాలిపాలెం నందు బుధవారం శ్రీ పల్నాటి వీర్ల అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ శంకుస్థాపన వైభవంగా నిర్వహించారు. అనుమల వెంకట శరత్ బాబు ధర్మపత్ని కార్తీక్ శాంతి చేతులు మీదుగా ఆలయ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ శిల్పులు శ్రీనివాస్, ఉమా శంకర్ లు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తి రాతి కట్టడంతో జరుగుతుందని. ప్రాచీన ఆలయాలకు దీటుగా అమ్మవారి ఆలయం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. శ్రీనివాస్, ఉమా శంకర్ కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ శిల్పులు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నాతకోత్తర కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులు సిద్ధం కావాలి

**ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సోమ శేఖర విజ్ఞప్తి**



**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం మార్చి 5:**

డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్ లో స్నాత కోత్తర స్థాయిలో ఏయే కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలో అనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డి.ఓ.ఏ విభాగం ఆద్వర్యంలో బుధవారం ఒంగోలు లోని శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణంలో " స్టూడెంట్ కెరీర్ గైడెన్స్ ఆన్ పీజీ కోర్సెస్ ఇన్ ఏ.కే.యూ " అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం నందు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్ని సెట్ లకు ఎంట్రన్స్ పరీక్షల నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం 13 కోర్సులు అందుబాటు లో ఉన్నాయని, వాటికి సంబంధించి ప్రవేశాల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి మాట్లాడుతూ ఏ.పి.పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష లను 9-6-3025 నుంచి 13-6-2025 వరకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో ప్రవేశాల కోసం 25-06-2025 న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి. ప్రవేశాలతో పాటుగా పిహెచ్.డి అడ్మిషన్లు కూడా నిర్వహిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పిహెచ్.డి ప్రవేశం కోసం పీజీ పూర్తి చేసుకున్న వారిలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే,2వ తేదీ నుంచి మే,5వ తేదీ వరకు చేపట్టే ఏ.పి.ఆర్.సెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఐసెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా ఎం.బి.ఏ విభాగంలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సహాయ ఆచార్యుడు డాక్టర్ జడ.అరుణ్ కుమార్ తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి.అడ్మిషన్ల కోసం పూర్తి వివరాలు కావాల్సిన విద్యార్థులు యూనివర్శిటీ పని వేళల్లో డి.ఓ.ఏ కార్యాలయం నందు స్వయంగా సంప్రదించ వచ్చు. దూర ప్రాంత విద్యార్థులు సెల్ నెంబర్లు: 6304343448, 8978496178 లలో సంప్రదించాలని ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి సోమ శేఖర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ (సోషల్ వర్క్ విభాగం), డాక్టర్ ఈత ముక్కల(కెమిస్ట్రీ డిపార్టుమెంటు), కోలా సాయి బాబు(కంప్యూటర్స్ డిపార్టుమెంటు), శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ . యోగయ్య చౌదరి లతో బాటు ఏ.కే.యూ. డి.ఓ.ఏ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి16 హలో మాల.. చలో ఒంగోలు

**మాలల సాంస్కృతిక కళ జాతరలను జయప్రదం చేయండి**

**మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెలవెంకటరావు**



**కందుకూరు పెన్ పవర్, మార్చి 5**

ఈనెల 16న జరుగు మాలల సాంస్కృతిక కళా జాతరను జయప్రదం చేయాలని మల్లెల వెంకటరావు అన్నారు. బుధవారం పాత్రికేయుల సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ మాలల సాంస్కృతిక కళా జాతరలు ఈ నెల 16వ తేదీన ఒంగొలు నెల్లూరు బస్టాండ్ లో వున్న అంబేద్కర్ కలా ఆడిటోరియంలో జరగుమాలల సాంస్కృతిక కళా జాతరలు కు,రాష్ట్ర నలు మూలల నుండి రెండు వేల మంది కళా కారులు రావడం జరుగు చున్నది అని అన్నారు.ఈ కళా జాతరలు మార్చి16వ తేదీన ఒంగోలు అంబేద్కర్ కళా ఆడిటోరియంలో మాలమహాసభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది అని అన్నారు.రాష్ట్రంలో లక్ష మంది మాల కుటుంబాలు కళల మీద ఆధారపడి జీవిస్తున్నారు.వీరికి ఈ రోజు వరకూ ప్రభుత్వాల నుండి ఎటువంటి పధకాలు,పెన్షన్ లు అందలేదు అని అన్నారు.లక్ష కుటుంబాల మాల కళా కారులకు ప్రభుత్వం నుండి పెన్షన్ లు,సంక్షేమ పధకాలు మంజూరు చేయాలని ,డిమాండ్ తో ఈ కళా జాతరల ను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ జాతరలను అన్ని వర్గాల ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి తిలకించి కళా కారులను ప్రోత్సహించి కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ఐక్య వెదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగలరావు ,మాలమహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కార్యక్రమ నిర్వహకులు దండెల.క్రుష్ణ,దలిత సంఘాల ఐక్య వెదిక రాష్ట్ర అధ్యక్షులు సుదర్సి.స్యామ్ ప్రసాద్,ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల సంఘాల ఛైర్మన్ మేడికొండ.మురళీ మోహన్,కందుకూరు డివిజన్ మాల మహాసభ కన్వీనర్ చనుమాల.వెంకటేశ్వర్లు,కార్యదర్శి పాలేటి.కోటేశ్వరరావు, ఆర్గనైజర్ బాజీ తదీతరులు పాల్గొన్నారు.సమావేశంలో కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ చేశారు.

# రెండు ప్రాజెక్టులకు స్టార్ట్ అప్ కంపెనీలుగా ప్రోత్సాహం

**కందుకూరు పెన్ పవర్ మార్చి5:**

ప్రాజెక్టుల ప్రదర్శనలు అంతర్ జిల్లాల స్థాయిలో బహుమతులు సాధించిన ప్రకాశం విద్యార్థులను బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో యాజమాన్యం కంచర్ల రామయ్య,రీసెర్చ్ డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావులు అభినందించారు.స్మార్ట్ హెల్మెట్,డ్రోన్ ప్రాజెక్టులకు పలు పోటీలలో బహుమతులను గెలుచుకున్నామని వారు వెల్లడించారు.స్మార్ట్ హెల్మెట్ కు నగదు బహుమతిని కూడా విద్యార్థులు ఆదుకోవడం హర్షనీయమన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన శిక్షణ డాక్టర్ లక్ష్మణరావు అకాడమిక్ ఇంన్ చార్జ్ ఎస్ ఎన్ మీరావలి అందిస్తారన్నారు. మార్కెటింగ్ స్థాయికి తెచ్చాలా వాటిని అభివృద్ధి చేస్తే కూటమీ ప్రభుత్వం అందిస్తున్న స్టార్ట్ ప్ కంపెనీ స్థాపనకు



ప్రోత్సాహాన్ని అందించేందుకు కృషి చేస్తామని రామయ్య అభయం ఇచ్చా రు. తయారీ ఖర్చుతో మార్కెటింగ్ చేసేం దుకు విద్యార్థులు సిద్ధమైతే హెల్మెట్ కు 10 శాతం,డ్రోన్ కు 20 శాతం బోనస్ ప్రోత్సాహాన్ని కాలేజీ అందిస్తుం దన్నారు. ప్రస్తుతం మామిడి తోటలో విరివిగా క్రిమిసం హారక మందులను పిచికారి చేస్తు న్నారని, డ్రోనుల వినియోగంలో మందు పొదుపు కావడంతో పాటు చెట్టు మొత్తానికి సమంగా అందుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం: డీఎస్పీ



చీరాల,పెన్ పవర్,మార్చ్ 05

చెడు వ్యసనాలకు బానిసలయ్యి సులువుగా డబ్బులు సంపాదించాలని బాపట్ల నుంచి చీరాలకు గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్న ముగ్గురు గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మహమ్మద్ మోయిన్ తెలిపారు.నిందితుల నుంచి 4కేజీల గంజాయి,3సెల్ఫోన్లు,స్కూటీ, రూ.2000 నగదును స్వాధీనం చేసుకున్నారు. గంజాయిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని డీఎస్పీ వెల్లడించారు. నిందితులను పట్టుకున్న చీరాల టూటౌన్ పోలీసులను అభినందించారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్ మృతి





కారంపూడి పెన్ పవర్ మార్చ్ 5

కారంపూడి మండలం,నరమలపాడు శివారులో బుధవారం తెల్లవారుజామున ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి దూసుకు వెళ్ళటంతో డ్రైవర్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందారు. పూర్తి వివరాల్లోకెళితే . కాకినాడ జిల్లా, పత్తిపాడు మండలం,చింతలవూరు గ్రామానికి చెందిన తాడి.సత్తిబాబు (40) పల్నాడు జిల్లా, వినుకొండ నుండి తెలంగాణ సూర్యపేట కు సుబాబులు చెట్లు నరకడానికి వెళ్తున్న తరుణంలో .. కారంపూడి మండలం,నరమలపాడు శివారులో ట్రాక్టర్ అదుపుతప్పడంతో డ్రైవర్ కింద పడిపోవడంతో... ట్రాక్టర్ టైర్ అతని పైకి ఎక్కటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాకినాడ జిల్లా నుండి వినుకొండకు చేరుకొని.. అక్కడ ఉన్న ట్రాక్టర్ ను తెలంగాణకు తీసుకెళు న్న తరుణంలో మృత్యువు కాటు వేసింది. దీంతో కారంపూడి ఎస్సై. వాసు సంఘటన స్థలానికి చేరుకొని.. మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్త గురజాల ప్రభుత్వ హాస్పటలకు తరలించారు.

# పృధ్వి నారాయణ మృతి పై కాపు సంఘం నేతలు సంతాపం





చీరాల,పెన్ పవర్,మార్చ్ 05

అతి సామాన్య కుటుంబంలో పుట్టి కష్టపడి ఉద్యోగం సాధించి మహా నేతల వరకు రక్షణ బాధ్యతలు చేపట్టిన రిటైర్డు అడిషనల్ ఎస్పీ బొగిరెడ్డి పృథ్వి నారాయణ మనమధ్య లేకపోవడం భాదకరమని కాపు సంఘ నాయకులు అన్నారు. బుదవారం చీరాల గడియార స్తంభం సెంటర్లో రిటైర్డు అడిషనల్ ఎస్పీ బొగిరెడ్డి పృథ్వి నారాయణ మరణానికి సంతాపం ప్రకటిస్తూ కాపు సంఘ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాపులలో పుట్టిన అణిముత్యం పృథ్వి నారాయణ అని కాపు కులస్థులకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. సమాజ సేవలో తన వంతు బాధ్యత నిర్వర్తిస్తూ ఉద్యోగ బాధ్యతలు సైతం సమర్థవంతంగా నిర్వహించారని ఆయన మరణం జీర్ణించుకోలేక పోతున్నమన్నారు.. చీరాల పట్టణ సీఐ విధులు నిర్వహించిన సమయంలో పట్టణ ప్రజలకు అంతులేని సేవలు అందించారని పట్టణ ప్రముఖులకు పృథ్వి నారాయణ సుపరిచితులని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల కాపు అసెంబ్లీ నియోజకవర్గ సేవా సంఘం అధ్యక్షులు గుంటాముక్కల నాగేశ్వర రావు,రాధ రంగ మిత్ర మండలి బాపట్ల జిల్లా అధ్యక్షులు గోకుల్ కిరణ్ బాబు, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్,చుండూరు రామకృష్ణ,పోలకం శేఖర్,పుల్లయ్య నాయుడు,రామకృష్ణ, కంకట బ్రహ్మం,రమేష్,నాగరాజు,వంశీ,పవన్, విర మహిళలు తోట కోటేశ్వరి,వీరమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు..


# ఎవరి కోసం ఈ సమావేశం

**ప్రచారం కల్పించాల్సిన ప్రభుత్వ సంస్కర్ణలపై రహస్య సమావేశమా!**

**ప్రజల కోసం తెచ్చిన సంస్కర్ణలు ప్రజలకే తెలియకపోతే ఏలా.**

**సమావేశానికి హాజరైన ప్రైవేటు వ్యక్తులు ఎవరు?**

**కావాలనే మీడియాకు సమాచారం ఇవ్వలేదా..!**




పెన్ పవర్ చిలకలూరిపేట మార్చ్5:

చిలకలూరిపేట:ప్రభుత్వం ఓ కొత్త పథకం తెచ్చినా, ఉన్న కొత్త సంస్కర్ణలు చేపట్టినా దానిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అలా అవగాహన కల్పించినప్పుడే ఆ పథకం ప్రజలకు చేరువౌతుందన్నది వాస్తవం. ప్రభుత్వ పథకం, లేదా సంస్కర్ణల గురించి అవగాహన కల్పించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తుంటారు.ఇందులో భాగంగానే ప్రజలకు అవగాహన కోసం మీడియా, పత్రికలు, ప్రస్తుతం సోషల్ మీడియాను వినియోగిస్తారు. ఇందుకు భిన్నంగా ఉంది కొంతమంది మున్సిపల్ అధికారుల తీరు. ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు,మార్పుల గురించి అవగాహన కల్పించాల్సిన అధికారులు ఎవరి ప్రమేయం లేకుండా, మీడియాకు కనీస సమాచారం లేకుండా ఒక ప్రైవేటు కార్యక్రమంగా మార్చి అత్యంత రహస్యంగా సన్మానాలు, అభినందనలతో మమ అని పించారు. ఇదంతా ఒక ఎత్తైతే ఈ కార్యక్రమం ఒక్క చిలకలూరిపేట పురపాలక సంఘానికే సంబంధించింది కాదు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషన్లు సైతం దీనికి హాజరయ్యారు. అంతా అయిపోయాక సగం మంది అధికారుల పేర్లతో, రెండు ఫొటోలతో ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. సరే ఆ ప్రెస్ నోట్ అన్నా సమగ్రంగా ఉందా అంటే అదీ లేదు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాన్ని మీడియాకు సమాచారం ఇవ్వకుండా రహస్యంగా నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చింది..? నిబంధనలకు విరుద్ధంగా సన్మానాలు, అభినందనల కార్యక్రమం ఎందుకు నిర్వహించారు.? ఈ కార్యక్రమానికి హాజరైన ప్రైవేటు వ్యక్తులు ఎవరూ..? కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర ఏమిటి? అన్ని సందేహాలే.. అంతులేని ప్రశ్నలే.

అసలేం జరిగింది..?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశములతో భవన నిర్మాణలకు సంబంధించి అనుమతులు పొందే విషయంలో కొత్త మార్పులు వచ్చాయి. ఇందుకు సంబంధించి వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రెటరీలు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, ప్రజలకు జారీ చేయబడిన ప్రభుత్వఉత్తర్వులుజి.ఓ.యం.యస్.నెం.3, 4, 5 మరియు 20 లపై శిక్షణ, అవగహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమం అంతా కొన్ని గంటల్లోనే ముగిసింది. విశేషమేమిటంటే అవగాహన, శిక్షణ కోసం రీజినల్ డిప్యూటి డైరెక్టర్ టౌన్ %ఇ% కంట్రీ ప్లానింగ్ గుంటూరుకు చెందిన పి.మధుకుమార్, ఇతర టౌన్ప్లానింగ్ ఉన్నతాధికారులతో పాటు, పల్నాడు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి చిలకలూరిపేట మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు అధ్యక్షవహించారు. ప్రజలకు ఈ కార్యక్రమం ఆహ్వానం లేదు సరే.. మీడియాకు కూడా కనీస సమాచారం ఇవ్వకపోవడం విశేషం.

**ప్రజల కోసం తెచ్చిన సంస్కర్ణలు ప్రజలకే తెలియకపోతే ఏలా..**

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాలకు సంబంధించి భవన యజమానులు నేరుగా నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకొనేలా మార్పులు చేశారు. మధ్యదళారుల ప్రమేయం, అవినీతికి లేకుండా సత్వరమే అనుమతులు పొందేలా కొత్త సంస్కరణలు రూపొందించారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగితే గాని ప్రభుత్వం ఆశించిన ఫలితాలు అందవు. ఈ విషయాన్ని పూర్తిగా విస్మరించిన అధికారులు ప్రజలకు అంటే భవన యజమానులకు సమాచారం ఇవ్వలేదు. ఇందువల్ల ప్రభుత్వాలు ఎన్ని సంస్కర్ణలు చేసినా మధ్య దళారీలపై ఆధార పడి భవన నిర్మాణ యజమానులు ఉండాలని ఆశిస్తున్నట్లు చెప్పకనే చెబుతున్నట్లైంది.

**కావాలనే మీడియాకు సమాచారం ఇవ్వలేదా.!**

ప్రజల భాగస్వామం లేకుండా టౌన్ప్లానింగ్లోని వివిధ అధికారులు, సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశం గురించి మీడియాకు సమాచారం అందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన, శిక్షణ సమావేశం కాబట్టి ముందురోజే ప్రచారం కోసం పత్రికా ప్రకటన ద్వారా నైనా సమాచారం అందిస్తారు. కాని ఇక్కడ ఇందుకు భిన్నంగా కొనసాగింది. మీడియా ప్రతినిధులకు ఈ అవగాహన సమావేశం గురించి ఆహ్వానం లేకపోగా, అంతా ముగిసాక కేవలం పేర్లతో ఒక ప్రకటన విడుదల చేసి మయ అని పించారు. ఇందులోనైనా కొత్త జీవోల నుంచి ప్రస్తావించకపోవడం విశేషం. సమావేశం ముగిశాక సన్మానాల కార్యక్రమం నిర్వహించారు. ఎవరు ఎందుకు సన్మానించారు..? ఏ కారణం చేత అభినందన కార్యక్రమం నిర్వహించారన్నది మాత్రం జవాబు లేని ప్రశ్నే.

# ప్రభుత్వంతో సంప్రదింపులు చర్చల ద్వారా నే ఈ సమస్యకు పరిష్కారం

**ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకు చట్టం చేయాలని దేశ వ్యాప్తంగా సోషలిస్ట్ కూటమి చేపట్టిన కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది:అడపా మోహన్ మాదిగ**



పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి5:

విజయవాడ్మ్మ విశ్వ విప్లవ నేత కామ్రేడ్ జోసఫ్ స్టాలిన్ వర్ధంతిని పురస్కరించుకుని నేడు విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సామాజిక విప్లవ సభలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ జల్ది విల్సన్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ తో కలసి స్టాలిన్ చిత్ర పటానికి పూల మాలను వేసి నివాళులు తెలిపి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అడపా మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు కాపాడుకుంటూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకు చట్టం చేయాలని దేశ వ్యాప్తంగా సోషలిస్ట్ కూటమి చేపట్టిన కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంక్ రుణాలు పొంది ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున రాయితీలు ప్రోత్సాహకాలు,పొందుతున్న ప్రైవేట్ కంపెనీలు , రిజర్వేషన్ల ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వటం మాట ఏమో గానీ స్థానికులను పరిగణనలోకి తీసుకోకుండా స్థానికేతరులకు నైపుణ్యం, ప్రతిభ, పేరిట ఉద్యోగాలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు,ఏ ప్రైవేటు కంపెనీ 100 శాతం సొంత పెట్టుబడితో పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదన్నది వాస్తవం. పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న సమయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం నుండి భూమి, నీరు, రోడ్లు, విద్యుత్ సహజ వనరులను పారిశ్రామిక అభివృద్ధి పేరుతో అతిచౌకగా దక్కించుకుంటుంది వాస్తవమేనని అభిప్రాయపడ్డారు ఏది ఏమైనా నిర్మాణాత్మకమైన కార్యచరణ ప్రభుత్వంతో సంప్రదింపులు చర్చల ద్వారా నే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు ఆ విధమైన కార్యక్రమాలలో మా వంతు పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కుల సంఘ నాయకులు , తదితరులు ఉన్నారు.



# నేడు మద్యం షాపులకు లాటరీ...



పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి5:

గీత కార్మికుల సామాజిక వర్గాల మద్యం షాప్ ల టెండర్లకు గురువారం లాటరీ తీయడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంఠ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9. గం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సమక్షంలో లాటరీ తీయడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లాలోని 13 మద్యము షాపులకు గీత సామాజిక వర్గం వారికి సంబంధించి 199 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. లాటరీ దగ్గించుకున్న వాళ్లకి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. కావున టెండర్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరు లాటరీ నిర్వహించే సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. దరఖాస్తుదారులు అందరూ తప్పనిసరి తమ వెంట దరఖాస్తుదారు అప్లికేషన్ కాపీ, ఎంట్రీ పాస్ మరియు తహశీల్దార్ జారీ చేసిన కుల మరియు ఉప కుల దృవీకరణ పత్రములను వెంట తీసుకొని రావాలన్నారు. లాటరీ లో మద్యము షాపులు పొందిన సెలెక్ట్ (ఎంపిక కాబడిన) దరఖాస్తుదారుడు గవర్నమెంట్ వారికి చెల్లించవలిసిన మొదటి విడత 1/6 వంతు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ ను వెంటనే చెల్లించాలని తెలిపారు. ప్రతి మద్యము దకాణమునకు ఒక సెలెక్ట్ అప్లికెంట్ మరియు ఇద్దరు రిజర్వ్ అప్లికెంట్స్ లను కూడా ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.